**Eenadu**

# త్వరలో హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం త్వరలో 14 మంది ప్రధాన న్యాయమూర్తులు, 34 మంది న్యాయమూర్తులను వివిధ హైకోర్టుల్లో నియమించనుంది. వీటికి సంబంధించిన దస్త్రాలకు ఉన్నత స్థాయిలో ఆమోదం లభించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రిజర్వ్‌డ్ విభాగంలోని నలుగురు న్యాయమూర్తుల నియామకాలు కూడా వీటిలో ఉన్నట్లు సమాచారం. 11 మంది అదనపు న్యాయమూర్తులను శాశ్వతం చేయడం, 30 మంది న్యాయమూర్తుల బదిలీ చేయడం తదితర ప్రతిపాదనలకు కూడా ప్రభుత్వం ఆమోద ముద్ర వేసినట్లు తెలుస్తోంది. కొలీజియం సూచించిన 74 ప్రతిపాదనలు ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి. వీటిలో చాలా ప్రతిపాదనలు ఈ నెల చివరికల్లా ఫలప్రదమయ్యే అవకాశముంది.